# దక్షిణాఫ్రికాలో మహాత్మోదయం

ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్




పీటర్ మారిటిజ్ బర్గ్ రైల్వే స్టేషన్‌లో ఏర్పాటు చేయబడిన శిలాఫలకం

ఎమెస్కో

# దక్షిణాఫ్రికాలో మహాత్మోదయం

మోహన్‌దాస్ కరమ్ చంద్ గాంధీ మహాత్మాగాంధీ ఎలా అయ్యారు? ఆ రోజుల్లో అనేకమంది లండన్‌లో ఉన్నత విద్యాభ్యాసాన్ని పొంది ఉన్నత ఉద్యోగాలలో స్థిరపడి సుఖవంతమైన జీవితాన్ని అనుభవిస్తూ ఉండేవారు. కానీ గాంధీ అటువంటి గొప్ప అవకాశాలను వదలిపెట్టి స్వాతంత్ర్య సమరంలో పాల్గొనాలని ఎందుకు నిర్ణయించారు? ఆయన జీవితంలో మార్పు తెచ్చిన పరిణామాలేవి?

ఈ విషయాలన్నీ తెలుసుకునేందుకు ఎంతో ఆసక్తికరంగా ఉంటుంది. గాంధీని విమర్శించేవారు ఇవాళ ఎంతో మంది ఉండవచ్చు..కాని ఆనాటి పరిస్థితుల్లో తన జీవితంలో సాధారణవ్యక్తులెవరూ చేయడానికి సాహసించలేని త్యాగాలు చేసినందువల్లే ఆయన మహాత్మాగాంధీ అయ్యారన్న విషయం విస్పష్టం. ఎన్నో సామాజిక పరిణామాలు,ఎన్నో వ్యక్తిగత అనుభవాలు గాంధీని మహాత్ముడిగా తీర్చిదిద్దాయి. ఎన్ని ఎదురుగాలులు వీచినా, మరెన్నో కఠినమైన పరీక్షలు ఎదురైనా, అవమానాలూ, వ్యక్తిగత దాడులెన్ని ఎదురైనా గాంధీ సుఖవంతమైన జీవితాన్ని ఏనాడూ కోరుకోలేదు. తన విద్యార్హతలు, విజ్ఞానం ఆధారంగా ఆరోజుల్లో ఆయనకు మంచి ఉద్యోగాలే లభించి ఉండేవి. సుఖవంతమైన, ఎలాంటి కష్టాల్లేని జీవితాన్నే ఆయన కోరుకుని ఉండి ఉంటే అది ఆయనకు సులభంగా లభించేది. కాని మనకు మహాత్ముడు లభించేవాడు కాదు. మోహన్‌దాస్ కరమ్ చంద్ గాంధీ ఎందరో సాధారణ వ్యక్తుల్లాగా చరిత్ర పుటలకు ఎక్కకుండానే కనుమరుగయ్యేవారు.

గాంధీ గొప్పతనాన్ని తెలుసుకోవాలంటే ఆయనలో పూర్తి పరివర్తనను తీసుకువచ్చిన దక్షిణాఫ్రికాలో ఆయన జీవితాన్ని తెలుసుకోవాలి. 23 ఏళ్ళ వయస్సులో దక్షిణాఫ్రికాకు గాంధీ వెళ్ళి ఉండకపోతే ఆయన స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొనేవారు కాదన్నది నిర్వివాదాంశం. ఒక రకంగా చెప్పాలంటే దక్షిణాఫ్రికా తన వద్దకు వచ్చిన బారిష్టర్ గాంధీని మహాత్మాగాంధీగా మార్చి భారతదేశానికి పంపించింది. గాంధీ 21 సంవత్సరాలు దక్షిణాఫ్రికాలో గడిపారని పాశ్చాత్య ప్రపంచంలో ఎంతమందికి తెలుసు? ఈ 21 సంవత్సరాల్లోనే అహింస, సత్యాగ్రహం, అస్పృశ్యత, శారీరక శ్రమ, స్త్రీ చైతన్యం, కుటీర పరిశ్రమలు, హిందూ ముస్లిం ఐక్యత, మద్య నిషేధం మొదలైన వాటికి సిద్ధాంతాల